సూర్య
నేటి దినపత్రిక
17వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,31 మే 2024

సిఐటియు 54వ వ్యవస్థాపక దినోత్సవం

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : సిఐటియు 54వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కాకినాడ రూరల్ సిఐటియు కన్నింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ జెండా ఎగరేసి వలస పాకల గ్రామపంచాయతీ ఎదురుగా అవిష్కరించారు ఈ సందర్భంగా మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ కార్మిక ప్రయోజనాలను కాపాడుతూ కార్మిక రాజ్యం ఏర్పాటు చేయాలని లక్ష్యంతో 30-5- 1970 సంవత్సరంలో సిఐటియు ఏర్పడిందన్నారు ఆనాటి పాలకవర్గాలు కు ట్రలకు అనేక సీలికులు గా విడిపోయిన కార్మిక వర్గాన్ని గత ఆనాటి నుండి 54 సంవత్సరాల గ సిఐటియు ముందుండి ఐక్య ఉద్యమాలను బాటలో 15 సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలు హక్కులు 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోళ్లు యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకువచ్చారని విమర్శించారు రైతులు వ్యతిరేక నల్ల చట్టాలు మూడు రద్దు వరకు పోరాడి రైతులంతా సాధించుకున్న విజయాన్ని గుర్తు చేశారు తక్షణమే 44 కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఏ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీసం 26,000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు ఇన్సూరెన్స్ పథకాన్ని సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ట్రాన్స్ఫోర్ట్ కార్మికులకు 2020 చట్టాన్ని రద్దు చేయాలని, నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని, రైతులకు సోమనాథన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, శివ, వీరబాబు, నాగేశ్వరరావు, వరలక్ష్మి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు లెక్కింపులో నియమనిబంధనలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ విజయ సునీత

రంపచోడవరం, మేజర్ న్యూస్ : జూన్ నెల నాలుగో తేదీన సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపుకు సంబంధించిన సిబ్బంది ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పనిచేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ యం.విజయ సునీత సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లుతో ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై జిల్లా కలెక్టర్‌తోపాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్, రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహల్లి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించుటకు రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ ను, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పార్లమెంటు ఓట్ల లెక్కింపు పర్యవేక్షించుటకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ను నియమించడం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లా పరిధిలో రంపచోడవరం, పాడేరు, అరకు అసెంబ్లీ నియోజకవర్గాలకు, పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాలలో అధికారులు, సిబ్బంది ఓట్ల లెక్కింపు నిర్వహించవలసిన విధులపై అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని 399 పోలింగ్ కేంద్రాల ఎన్నికలకు సంబంధించిన పార్లమెంటు 20, అసెంబ్లీకి 20 టేబుల్స్ చొప్పున వేరువేరుగా కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏజెంట్లకు ఒక ఫారం ఇవ్వడం జరుగుతుందని ఆ ఫారం పూర్తి చేసి సమర్పించినవారికి ఓట్ల లెక్కింపు గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. కౌంటింగ్ కు నియమించిన సిబ్బందికి, సూపర్వైజర్లకు కౌంటింగ్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. కౌంటింగ్ రోజున పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే రౌండ్ రౌండ్‌కి ఫలితాలు ప్రకటించాలని ఆమె తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి, కౌంటింగ్ సూపర్వైజర్లకు గుర్తింపు కార్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. కౌంటింగ్ కేంద్రానికి విధులు నిర్వహించుటకు వచ్చే అధికారులు సిబ్బంది ఉదయం 5 గంటల లోపే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుకు నాలుగు టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లకు, సిబ్బందికి కౌంటింగ్ హాలులో విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ కౌంటింగ్ హాలు లోపలికి అనుమతించబడవని ఆమె తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల లోపలకు గుర్తింపు కార్డులు లేని వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఆమె తెలిపారు. కౌంటింగ్ రోజు కౌంటింగ్ కేంద్రాలలో ఎన్నికల పరిశీలకులు,మైక్రో అబ్జర్వర్లు పర్యవేక్షణలో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజున పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత డేటా ఎంట్రీ చాలా జాగ్రత్తగా చేయాలని ఆమె అన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలలో గట్టీ భద్రత మధ్య ప్రశాంతమైన వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించేందుకు అందరూ కలిసి పని చేయాలని అదేవిధంగా కౌంటింగ్ రోజు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆమె తెలిపారు. సమావేశంలో తాసిల్దార్లు కృష్ణ జ్యోతి, ఏ.వి. రమణ, నాగమణి, డి.వి. సత్యనారాయణ, నాగరాజు, నజీముల్లా, మురళీకృష్ణ, చలపతిరావు, డిప్యూటీ తాసిల్దార్ లు బి.రాజు,స్వామి, శ్రీధర్, చైతన్య, శివ, సరిత, విశ్వనాథ్, సత్యనారాయణ, సుధాకర్ బాబు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యవంతంగా రైతు బజారు

- తాజా కూరగాయలు, బియ్యం తక్కువ రేట్లులో ప్రజలకు అందుబాటులో

- ఎస్టేట్ అధికారి తుమ్మల వెంకట్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ప్రజలకు సౌకర్యవంతంగా పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో స్థానిక కొత్తబస్టాండ్ ఎదురుగా రైతు బజార్ అందుబాటులో ఉండడంతో పాటు, తాజా కూరగాయలు తక్కువ రేట్లకు నాణ్యమైన కూరగాయలు ప్రజలకు చేరువలో ఉందని కావున దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని రైతు బజార్ ఎస్టేట్ అధికారి తుమ్మల వెంకట్ తెలిపారు. ఒకప్పుడు తాజా కూరగాయల కోసం పట్టణ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్ళి తెచ్చుకోవడం జరిగేది. అటువంటి ఇబ్బంది లేకుండా, రైతు బజార్ అందుబాటులోకి రావడంతో పట్టణంలోని 29వార్డులలోని ప్రజలే కాకుండా పరిసర గ్రామాలు ఆర్.బి.పట్నం, ఆర్.బి.కొత్తూరు, వడ్లమూరు, సామర్లకోట పురపాలక సంఘం నుండి ప్రజలతో పాటు ఉద్యోగులు కూడా ఈ రైతు బజార్‌ను సద్వినియోగం చేసుకోవడం ఎంతో విశేషం. ఈ రైతు బజార్ నందు ప్రభుత్వ రేట్ల పట్టికను ఏర్పాటు చేసి కాకినాడ, దివిలి మార్కెట్ రేట్ల పట్టిక ప్రకారం కూరగాయలును వినియోగదారులకు అమ్మేలా యంత్రాంగం ఏర్పాట్లు చేసిందని, ఎస్టేట్ అధికారి వెంకట్ తెలిపారు. దీంతో పాటు బియ్యం, కందిపప్పు, తదితరు ఆహార దినుసులతో పాటు ప్రొవిజన్ ఫుడ్స్ అయిన మష్రూమ్, పన్నీర్, స్వీట్ కార్న్, గ్రీన్‌పీస్ బఠాని, కార్న్ సమోస, కార్న్ రోల్స్, పచ్చికోవా, బటర్, అమూల్ క్రీమ్, బటర్, ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రెంచ్ రోల్స్, వెజ్ కట్‌లెట్స్, వెజ్ మామూస్, ప్రజలకు అతి తక్కువ ధరకు అందుబాటులో ఉన్నాయని, ఎస్టేట్ అధికారి తెలిపారు. ఇక్కడ సుమారు 21 షాపులు ఉన్నాయని, వాటిలో నాలుగు డ్వాక్రా గ్రూపులకు కేటాయించి, వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని, 7 షాపులు స్థానిక రైతులకు కేటాయించి, వారు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తొడ్పటును అందించడం జరిగినట్లు ఎస్టేట్ అధికారి తుమ్మల వెంకట్ తెలిపారు. రైతు బజార్ ప్రతీరోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని, బుధవారం అధికారిక సెలవని తెలిపారు. ఆయన వెంట రైతు బజార్ గుమస్తా యాళ్ళ వాసు, వ్యాపారులు, తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా ఓట్లు లెక్కింపు ఏర్పాట్లు

- పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ సునీత

రంపచోడవరం, మేజర్ న్యూస్ : వచ్చే నెల నాలుగో తేదీన జరగబోవు ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు దాదాపు పూర్తి కావచ్చాయని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ యం.విజయ సునీత తెలిపారు. గురువారం రంపచోడవరం గిరిజన సంక్షేమశాఖ గురుకుల బాలికల జూనియర్ కాలేజీ, హాస్టల్ భవనాలులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, అసెంబ్లీకి, పార్లమెంటుకు వేరువేరుగా ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్‌తోపాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్, రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహల్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ వచ్చే నెల నాలుగో తేదీన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్లు లెక్కింపుకు సంబంధించి పార్లమెంటుకు, అసెంబ్లీకు వేరువేరుగా కౌంటింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాలలో కౌంటింగ్ సిబ్బందికి, ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించడం జరిగింది. కౌంటింగ్ కేంద్రాలలో ఎక్కడికక్కడ భారీ గేట్లు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో కరెంట్ కి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా కౌంటింగ్ కేంద్రాలలో ఎక్కడికక్కడ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దారులు ఎ.కృష్ణజ్యోతి, ఏ.వి.రమణ, సత్య సులోచన, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం పురపాలక సంఘంలో 6,193 ఫించన్ల పంపిణి

- కమీషనర్ కె.వి.పద్మావతి

పెద్దాపురం మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో జూన్1వ తేదిన ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలక సంఘ పరిధిలో గల 6,193మంది ఫించనుదారులకు రూ.1 ,85,40,000/- లు ఫించనుదారులకు మంజూరు అయ్యాయని, వీటికి సంబంధించి 4,611 ఫించన్లకు రూ.1,38,33,000/- డిబిటి ద్వారా బ్యాంక్ అకౌంటులో జమ చేయడం జరుగుతుందని, అలాగే 1582 మంది ఫించనుదారులకు రూ.47,07,000/- లు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటిటికి వెళ్ళి ఫించనుదారులకు అందజేయడం జరుగుతుందని, కావున పురపాలక సంఘ పరిధిలోని 14 సచివాలయాల పరిధిలోని ఫించనుదారులు ఈ విషయం గ్రహించాలని ఆమె తెలిపారు.

ఆక్రమణల తొలగింపులో ఆమ్యామ్యాలు

- ఇరిగేషన్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

- ఆత్రేయపురం లాకు సెక్షన్లో అధికారుల తీరు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణలు గురవుతుండగా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆక్రమణలు తొలగించే సమయంలో కూడా ఇరిగేషన్ అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడటంతో కొందరు చిరు వ్యాపారుల ఆక్రమణ తొలగించి మరికొన్ని ఆక్రమణలు తొలగించకుండా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. బొబ్బర్లంక ప్రధాన కాలువ వెంబడి ఉచ్చిల గ్రామం నుండి లోల్ల లాకుల వరకు ఆర్ అండ్ బి రోడ్డు వెంబడి ఇరిగేషన్ అధికారులు ఇటీవల ఆక్రమణలు తొలగించారు. అయితే రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి అధికారులు ఆత్రేయపురం కాలువ రేవులో ఉన్న ఒక షాపును ఆక్రమణ దారుడి జోలికి పోకుండా వ్యవహరించారని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే కాలువ గట్టు వెంబడి చెట్లు తొలగింపు సమయంలో టెండర్ పిలిచి చెట్లు తొలగించవలసి ఉండగా నిబంధనలను విరుద్ధంగా చెట్లు తొలగించడంలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. శనివారం ఈ రోడ్డులో వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తులు ఎంతోమంది మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. అయినా ఏ అధికారిలోనూ చలనం లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లోను కాకుండా ఉచ్చిలి నుంచి లోల్ల లాకుల వరకు కాలువ వెంబడి ఉన్న ఆక్రమణలు తొలగించి సాగునీటి సరఫరాకు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కూనవరం ఎస్ఎన్సీయులో నవజాత శిశువుకు అరుదైన వైద్యం

-50 రోజులు వైద్య సేవలు అందించడంతో కోలుకున్న శిశువు

-శిశు సంజీవిని ద్వారా అమ్మ కళ్ళలో ఆనందం

కూనవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీలో అప్పుడే పుట్టిన బిడ్డ ప్రాణాప్రాయ స్థితిలో ఉండడంతో 50 రోజుల పాటు కార్పోరేట్ స్థాయిలో ఇక్కడి వైద్యులు, వైద్య సిబ్బంది మెరుగైనవైద్య సేవలు అందించి ఆ తల్లి కళ్లల్లో ఆనందం నింపారు. కూనవరం మండలం కోతులగుట్ట వద్ద ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నవజాత శిశు కేంద్రం (ఎస్ఎన్సీయు)లో వరరామచంద్రాపురం మండలం బూరుగువాడ గ్రామానికి చెందిన కనుముల రాములమ్మ గత ఏప్రిల్ 9న 6వ నెలలో ప్రసవ నొప్పులు వస్తునాయని హాస్పిటల్ కి రాగా మగబిడ్డను ప్రసవించడం జరిగింది. బిడ్డ పుట్టిన వెంటనే 6వ నెల ప్రసవం కారణంగా బిడ్డ బరువు సుమారు 1000 గ్రాములు మాత్రమే ఉన్నది. వెంటనే సూపరింటెండెంట్ కె. మహేష్ బాబు మరియు ఎస్ఎన్సియు వైద్య సిబ్బంది ఆ బిడ్డను ప్రాణాపాయ స్థితిని గుర్తించారు.నెలలు పూర్తిగా నిండక పోవడంతో తల్లి గర్భంలో పూర్తిగా అవయవాల ఎదుగుదల పూర్తిగా లేదని తెలిపారు.మెరుగైన వైద్యం కోసం భద్రాచలం లేదా ఖమ్మం తరలించాల్సిన పరిస్థితి వుంటుందని వారికి తెలియపరచగా ఆ తల్లితండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో వాళ్ళు వెళ్లడానికి నిరాకరిండం జరిగింది.దీంతో ఇక్కడే వైద్యం అందించేందుకు కూనవరం సీహెచ్సీ సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు ఆ కేసును నిరంతర వైద్య పర్యవేక్షణలో ఎస్ఎన్సియు నందు ఉన్న అత్యవసర మందులను వినియోగించి సుమారు 50 రోజుల వరకు ఇక్కడే వైద్యం అందించారు. కార్పొరేట్ స్థాయిలో అందించాల్సిన లక్షల ఖర్చు అయ్యే వైద్యాన్ని ప్రభుత్వం ఎస్ఎన్సియు ద్వారా అందించి 1000 గ్రాములు ఉన్న బిడ్డను సుమారుగా 2 కేజీల బరువు పెరిగేలా వైద్య సేవలు అందజేసారు. గురువారం వైద్యుల పర్యవేక్షణలో బిడ్డను తల్లికి అప్పచెప్పి ఇంటికి పంపించారు.ఈ ఎస్ఎన్సియు ద్వారా అందుతున్న సేవలను పర్యవేక్షించడానికి ఐటీ.డి.ఎ.నోడల్ఆఫీసర్ పిఓ. డా.రమేష్ బాబు డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.పుల్లయ్య సందర్శించండం జరిగింది. ఈ బిడ్డకు అందుతున్న వైద్య సేవలనువారు పరిశీలించి సూపరింటెండెంట్ వైద్యాధికారులను,ఎస్ఎన్ సీయు సిబ్బందిని అభినందించారు.ఎస్సెస్ సీయూ ద్వారా అందిస్తున్న సేవలు, అందించిన నర్సుల సేవలు ఎంతో విలువైనవని ఇటువంటి సదుపాయాలు కూనవరం హాస్పిటల్‌లో ఉండడంఎంతోగర్వకారణం అని సూపరింటెండెంట్ తెలియపరి చారు.ఈ కార్యక్రమంలో కూనవరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మహేష్ బాబు గైనకాలజిస్ట్ డా.పి.స్వేత చర్మ వాద్యుల నిపుణులు,డా. టీ.వీ.శేషిరెడ్డి , పీడియాట్రిషన్ డా.కార్తీక్, డా.సుభాష్, డా.వివేక్ నాయక్,డా.తేజ, ఎస్ఎన్ సీయు హెడ్ నర్స్ బి. బొజ్జి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీ సందర్శించిన యూరప్ బృందం

గండేపల్లి,మేజర్న్యూస్:సూరంపాలెంలో గల ఆదిత్య విశ్వవిద్యాలయాన్ని న్యూ హాంప్‌షైర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ బిజినెస్ అనలిటిక్స్,డార్ట్మం డైరెక్టర్ ప్రో. నాగరాజ్ బుక్కపట్నం సందర్శించారు. విశ్వవిద్యాలయానికి విచ్చేసిన ప్రతినిధులకు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి, రిజిస్ట్రార్. డా. జి.సురేష్, బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. సంజయ్,మరియు డీన్ - ఇంటర్నేషనల్ రిలేషన్స్ డా. పి.ఎస్. రంజిత్ తదితరులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆదిత్య యూనివర్సిటీ యొక్క ప్రత్యేకతలను అతిథులకు డా, ఎం.శ్రీనివాస రెడ్డి వివరించారు.
ఈ సందర్భంగా పరస్పరం విద్యార్థుల మార్పిడి, ఉపాధ్యాయుల మార్పిడి పరిశోధనలు తదితర అంశాలలోపరస్పరసహకారంగురించిచర్చించారు. ఆదిత్య యూనివ ర్సిటీ సందర్శించిన ప్రో. నాగరాజ్, మాట్లాడుతూ ఆదిత్య యూనివర్సిటీ అత్యాధునిక భవన సదుపాయాలతో పాటు అత్యాధునిక ల్యాబ్ సౌకర్యాలు,అత్యద్భుతమైన నాలెడ్జ్ సెంటర్‌తో ప్రశాంత వాతావరణంలో ఎంతో బాగుంది అని ఆనందం వ్యక్తం చేశారు.

ఐక్యత - పోరాటమే సిఐటియు లక్ష్యం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కార్మిక వర్గం ఐక్యత - సమస్యలపై పోరాటమే లక్ష్యంగా 1970, మే30న సిఐటియు ఏర్పడిందని, సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్ అన్నారు. పెద్దాపురం పట్టణంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను గురువారం సిఐటియు ఉపాధ్యక్షురాలు దాడి బేబి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడంలో సిఐటియు ముందు ఉందని, కార్మిక, కర్షక ఐక్యత కోసమే నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. సంఘటిత కార్మికుల నుండి అసంఘటిత రంగ కార్మికుల కోసం పోరాటాలు నడుపుతుందని, కనీస వేతనాల కోసం, స్కీమ్ వర్కర్ల కోసం, పని గంటల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిఐటియుకి కార్మిక వర్గం తోడుగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గూనూరి రమణ, తైనాల శ్రీను, వడ్డి సత్యనారాయణ, ఎస్.శ్రీనివాస్, మాగాపు నాగు, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతల సత్యనారాయణ, తాడిశెట్టి గంగ, రాంబాబు,పాల్గొన్నారు.

పింఛన్లు ఇళ్ళ వద్దే పంపిణీ చేయండి - ఎంపిడిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కు ఎంపిడిఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ జూన్ 1 నుండి 80 సంవత్సరాలు నిండినవారు, బెడ్ రిడన్, దివ్యాంగులకు సచివాలయం సిబ్బంది పించన్‌దారుల ఇంటి వద్దే పెన్షన్‌లు పంపిణీ చేయాలని, ఎవరిని ఆఫీసుల వద్దకు రప్పించారాదనిఆదేశించారు. మండలంలోని 23 సచివాలయంలలో 9583 పెన్షన్లు కు గానూ డైరెక్ట్ బెనిఫిషరి ట్రాన్సర్ ద్వారా అకౌంట్స్‌లో జమ చేయగా మిగిలిన రూ.74,96,500 లు డోర్ టు డోర్ పంపిణీ చేయాలని తెలిపారు. ఓడిఎఫ్ సర్వే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ను ఆదేశించారు. పింఛన్లు పంపిణీ చేయగా మిగిలిన సొమ్ము ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని వెల్ఫేర్ అసిస్టెంట్స్ ను ఆదేశించారు. గ్రామాల్లో త్రాగు నీరు, పారిశుధ్యం, సమాచార హక్కు అర్జీలకు సమాధానాలు పంపడం పై శ్రద్ధ వహించాలని కార్యదర్శులను ఆదేశించారు. సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏ ఓ లక్ష్మణరావు, ఈఓఆర్డీ ఎన్ సత్యనారాయణ, జె.ఏ. సుబ్బలక్ష్మి, కార్యదర్శులు రాజ్‌మోహన్, శ్రీనివాస్, శ్రీరామచంద్రమూర్తి, సత్యనారాయణ, కనకమ్మ, కుమారి, సచివాలయం సిబ్బంది సంతోష్, స్వాతి, శ్రీదేవి, రోజా, ముఖేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

తోరోతు శ్రీరామ్ కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మలపల్లి

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట గ్రామంలో తోరోతు శ్రీరామ్ నానమ్మ ముసులమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు, వారి కుటుంబాన్ని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, రామవరం జనసేన ఎంపీటీసీ సభ్యులు దొడ్డ శ్రీను, జగ్గంపేట మండలం జనసేన యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్,మాదారపు వీరబాబు , గోకడ ప్రసాద్ , కాయల మణికంఠ , పత్తి బాబి , రేవూరి శ్రీను, అడపా వీరబాబు, మండపాక శ్రీరామ్ గారు, జగ్గంపేట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రాయింగ్, క్రాఫ్ట్‌పై విద్యార్థులకు శిక్షణ

పెద్దాపురం, మేజర్న్యూస్ : పెద్దాపురం ప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం గ్రంధాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణా శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా గ్రంధాలయ కార్యదర్శి వాట్సప్ ద్వారా పంపిన నీతి కథలను వినిపించడం జరిగింది. ఉపాధ్యాయులు రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, తులసి రాంబాబులు పిల్లలకు డ్రాయింగ్, క్రాఫ్ట్‌పై శిక్షణ ఇచ్చి, నీతి కథలు, పుస్తక సమీక్ష చేయించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు ప్రధానొత్సవం చేశారు. ఎస్‌కె.సుభాని, ఎస్.కె.నవాజ్, జి.మృదుల బహుమతులు పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంధాలయ పాఠకులు మనోహర్, కాటంరాజు, ఎల్.రాజు, సిబ్బంది సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో గోప్యత, క్రమశిక్షణ కలిగి ఉండాలి

-కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేదు

-నిర్దేశించిన డిపాజిట్ కేంద్రంలో మొబైల్స్ డిపాజిట్ చెయ్యడం కోసం ఏర్పాట్లు చేశాం

- గుర్తింపు కార్డులు, పత్రాలు జారీ చేసిన వారికీ మాత్రమే యూనివర్సిటీలోకి అనుమతి

- కౌంటింగ్ సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్స్ కోసం పార్కింగ్ స్థలంలో బస్సులు ఏర్పాటు

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : నన్నయ్య యూనివర్సిటీలో జూన్ 4 వ తేదీన నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా కౌంటింగ్ హాల్ లో విధులు నిర్వహించే కౌంటింగ్ సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్స్ కు తగిన గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కౌంటింగ్ హాల్‌లోకి నిర్దేశించిన వ్యక్తులను మాత్రమే యూనివర్శిటీ క్యాంపస్ లోకి అనుమతించనున్నట్లు తెలియ చేశారు. కౌంటింగ్ సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్స్ కోసం పార్కింగ్ స్థలంలో బస్సులు ఏర్పాటు చేశామని, అక్కడికి చేరుకున్న తరువాత అక్కడ నుంచి జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులు ద్వారా నన్నయ్య యూనివర్సిటీకి తీసుకొని రావడం జరుగుతుందని అన్నారు. అక్కడ విధుల్లో ఉండే పోలీసులు, రెవిన్యూ అధికారులకి తగిన గుర్తింపు కార్డులు చూపించిన వారికి కేటాయించినా బస్సులో ప్రయాణం చేసే వెసులుబాటు కల్పించడం జరుగుతోందని తెలిపారు. ఓట్ల లెక్కింపులో భాగంగా కౌంటింగ్ సూపర్‌వైజర్లు మరియు కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు లకీ ఆయా రిటర్నింగ్ అధికారులు ద్వారా కలర్ కోడ్ ఇస్తూ గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎన్నికల కమిషన్ (ఈసిఐ) ద్వారా అధికారం పొందిన వ్యక్తులు, అధికార లేఖను కలిగి ఉన్న వారిని మరియు పరిశీలకులను అనుమ తించడం జరుగుతు ందన్నారు. ఆ మేరకు ఎన్నికలకు సంబ ంధించి విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లు అనుమతిస్తామని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రారం భమయ్యే ముందు, కౌంటింగ్ హాల్‌లో మరెవరూ లేరని సంబంధిత నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి నిర్ధారించుకోనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది అనుసరించాల్సిన మార్గదర్శకాలు : విధులు బాధ్యతలు రిటర్నింగ్ అధికారి ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగి ఉండాలి

కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతించడం జరుగదు.కౌంటింగ్ సందర్భంలో గోప్యత పాటించడం, జవాబుదారీతనం కలిగి ఉండాలి రిటర్నింగ్ అధికారి సూచనలు మేరకు కౌంటింగ్ ప్రక్రియ నిర్వర్తించాలి

మైక్రో అబ్జర్వర్స్, పరిశీలకుల సూచనలు పాటించాలి

గోప్యత నిర్వహణ కోసం ఓట్ల లెక్కింపు ప్రారంభానికి ముందు, రిటర్నింగ్ అధికారి %=ూ% సెక్షన్ 128లోని నిబంధనలను చదివి వివరిస్తారు. చట్టం, 1951 మరియు రూల్ 54 ఎన్నికల నియమాలు 1961 యొక్క ప్రవర్తన, హాజరైన వారందరి సమాచారం కోసం మరియు వారి భాగస్వామ్యానికి సంబంధించిన గోప్యత నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలు అందచేస్తారు. కౌంటింగ్ హాల్ లోపల ఉన్న ప్రతి వ్యక్తి చట్టం ప్రకారం నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలు పై అవగాహన కల్పించడం జరుగుతుంది.

– కౌంటింగ్ ఏజెంట్స్ విధులు, బాధ్యతలు...

ఎన్నికల నియమాలు 1961 యొక్క ప్రవర్తన నియమావళిని అనుసరించి కౌంటింగ్ హాల్ లోపలకు కౌంటింగ్ ఏజెంట్లు అనుమతించడం జరుగుతుంది. ముందుగా ఆయా పార్టీలు, అభ్యర్థులు కోరిన వ్యక్తులను కౌంటింగ్ ఏజెంట్స్ గా నియమిస్తామన్నారు.రిటర్నింగ్ అధికారి ముందు కౌంటింగ్ ఏజెంట్స్ తన అపాయింట్‌మెంట్ లెటర్ మరియు గుర్తింపు కార్డును సమర్పించిన తర్వాత, కౌంటింగ్ ఏజెంట్ తన అపాయింట్‌మెంట్ లెటర్‌లో ఉన్న డిక్లరేషన్‌పై రిటర్నింగ్ అధికారి ముందు సంతకం చేయాల్సి ఉంటుందని, సంబంధిత ఆర్వో లేఖ ధృవీకరణ తర్వాత కౌంటింగ్ హాల్ లోకి అనుమతిస్తారు. ఇద్దరు కౌంటింగ్ ఏజెంట్స్ నియమించుకునే అవకాశం ఉందనీ, ఒక టేబుల్ వద్ద ఆయా పార్టి, అభ్యర్థి తరపున ఒక్కరినే అనుమతిస్తారు.. కౌంటింగ్ ఏజెంట్స్ అపాయింట్‌మెంట్, గుర్తింపు కార్డు మరియు డిక్లరేషన్, రిటర్నింగ్ అధికారి కౌంటింగ్ ఏజెంట్‌ను కౌంటింగ్ హాల్‌లోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు. ఏజెంట్‌ని ఏ అభ్యర్థి తరపున, ఏ టేబుల్ వద్ద కేటాయించడం జరిగిందో, జారీ చేసిన బ్యాడ్జి నిర్ధారణ చేసుకున్న తరువాత మాత్రమే రిటర్నింగ్ అధికారికి అనుమతించే అధికారం ఉంది.ప్రతి కౌంటింగ్ ఏజెంట్‌కు కౌంటింగ్‌ను వీక్షించే నిర్దేశించిన టేబుల్ క వద్ద కూర్చొని/నిలబడుతూ పరిశీలించడం కోసం అనుమతి ఇవ్వడం జరుగుతుంది. కౌంటింగ్ కేంద్రం మొత్తం తిరగడానికి అవకాశం లేదు. అభ్యర్థి, అతని ఎన్నికల ఏజెంట్ లేనప్పుడు, రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద ఉన్న కౌంటింగ్ ఏజెంట్ మాత్రమే అన్ని కౌంటింగ్ టేబుల్‌ల చుట్టూ తిరగడానికి అనుమతించబడతారు.

–కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ ఏజెంట్ల సీటింగ్ ఏర్పాట్లు

వరుసలుగా ఏర్పాటు చేసిన టేబుల్స్‌పైనే పోలింగ్ కేంద్రాల వివరాలు పట్టికలు ఏర్పాటు చేస్తారు, అందుకు ప్రాధాన్యతా కు అనుగుణంగా సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి అడ్డు వరుస వరుస సంఖ్యతో ఉంటుంది. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఆ మేరకు గుర్తింపు పొందిన జాతీయ పార్టీల అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు, గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీల అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు , రిజర్వ్ చేయబడిన / ఇతర రాష్ట్రాల గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీల అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు, నమోదిత కాబడి గుర్తింపు లేని పార్టీల అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు, తదుపరి స్వతంత్ర అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియని పర్యవేక్షణ చేసే క్రమంలో ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఖండవల్లి భక్తాంజనేయస్వామి జయంతోత్సవాలు

-మే 31వ తేదీ రాజ్యశ్యామల యజ్ఞం

-జూన్ 1 వ తేదీ లక్ష తమలపాకులు సింధూర పూజలు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో వడలి ముక్కామల రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమత్ జయంతి ఉత్సవాలు మే 30వ తేదీ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి మే 30వ తేదీ గురువారం నుండి జూన్ 1 వ తేదీ శనివారం వరకు ఈ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని ఉత్సవ నిర్వాహకులుతెలియజేశారు.ఖండవల్లి సూర్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో మొదటి రోజు వేద పండితుల చే ఆశీర్వచనం గణపతి పూజ హోమాలు నిర్వహించారు రెండో రోజైన మే 31వ తేదీ శుక్రవారం రాజ్యశ్యామల యాగం నిర్వహిస్తామని దీనిని ఆలయ ధర్మకర్త ప్రోత్సాహకులు అయిన భూపతిరాజు వరాహ వెంకట సూర్యనారాయణ రాజు (కృష్ణ) హైమా సూర్యకుమారి దంపతుల ఆధ్వర్యంలో భూపతిరాజు భాస్కర్ మోహిత దంపతులు భూపతిరాజు సత్య సుబ్రహ్మణ్య రాజు ల ఆధ్వర్యంలో ఈ రాజశ్యామల యాగం నిర్వహిస్తామని ఆయన అన్నారు. జూన్ 1వ తేదీ శనివారం హనుమత్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలు పూజలు హోమాలు తోపాటు భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశామని హనుమత్ జయంతి ఉత్సవాల కార్యక్రమాల నిర్వాహకుడు భూపతిరాజు బుచ్చి రామచంద్రరాజు (దత్తుడు రాంబాబు) తెలియజేశారు. ఈ కార్యక్రమాలు జరిగే మూడు రోజులు దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ప్రసాద వినియోగం చల్లటి మజ్జిగ మంచినీటి సౌకర్యం కల్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి గుడి పురోహితుడు రాంబాబు, గోపాల్, భూపతిరాజు రవివర్మ, అతికాల కృష్ణమ్మ, మైపాల ప్రసాద్, రెడ్డి సత్యనారాయణ, భూపతిరాజు బుచ్చి రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

భీమడోలు,మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాలలో సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పూళ్ళ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి సిఐటియు నాయకులు అప్పారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు.బెండి శ్రీనివాస్ తో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

కిశోర బాలికలు ఆరోగ్యసూత్రాలను తప్పక పాటించాలి:

ఐసీడీఎస్ సూపర్వైజర్ వర్దనపు రుతుకుమారి

పెనుగొండ, మేజర్ న్యూస్బీకిశోర బాలికలు నెలసరి సమయంలో ఆరోగ్య సూత్రాలను తప్పక పాటించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ వర్దనపు రుతుకుమారి సూచిం చారు.పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో కిశోర బాలికలు రుతుస్రావ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలు నెలసరి సమయంలో సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. అంతర్గత దుస్తులు విషయంలో ప్రత్యేక శ్రద్ధ ,పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకరంగా ఉండవచ్చన్నారు.ఏఎన్ఎం రత్నకుమారి మరియు హేమసుధ వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్తను పరామర్శించిన బొలిశెట్టి

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం స్థానిక కడకట్ల నందు పందిరపల్లి ప్రసాద్ తండ్రి పందిరపల్లి బురయ్య అనారోగ్యరీచా మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బొలిశెట్టి శ్రీనివాస్ పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో రామశెట్టి సురేష్, అడబాల నారాయణమూర్తి, నల్లి రమేష్, రావూరి రమేష్, ముత్యాల రాజు, పైబోయినవెంకటరామయ్య, చాపల రమేష్, మద్దాల మాణికుమార్, అడ్డగర్ర సూరి, బైనపాలేపు ముఖేష్, గట్టిం నాని,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫలితాల రోజున అప్రమత్తంగా ఉండాలి

డి.ఎస్.పి శ్రీనివాసులు

కైకలూరు, మేజర్న్యూస్ : జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసులు కైకలూరు సర్కిల్ ఆఫీస్ సందర్శించారు. అనంతరం పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి గొడవలు.. అల్లర్లకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా సమస్యలు సృష్టించిన గొడవలను ప్రేరేపించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐ ఆకుల రఘు, రూరల్ సీఐ బి కృష్ణకుమార్, ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి, కైకలూరు రూరల్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

- సాయి ప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని బుధవారం సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ పేర్కొన్నారు. జ్యోతుల శ్రీనివాస్ 46వ జన్మదిన వేడుకలు సందర్భంగా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొని, దుర్గాడ గ్రామంలో కొలువైయున్న పర్వత వర్ధన శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. దీనిలో భాగంగా బుధవారం తెల్లవారుజాము నుండి ఆలయ పండితులు గంగాభవాని శ్రీనివాసు దంపతుల పేరుతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక వెంకయ్య చెరువుగట్టుపై పర్యావరణ పరిరక్షణకై 46 గంగాబొండాల కొబ్బరి మొక్కలను నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత జ్యోతుల తీసుకున్నారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకుని పట్టణ గ్రామీణ ప్రాంతాలలో కొబ్బరి, మామిడి, వేప లాంటి మొక్కలను నాటి వాటి ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందచేయాలని సాయి ప్రియ సేవా సమితి వ్యవస్థాపకుడు జ్యోతుల శ్రీనివాసు ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట సేవా సమితి సభ్యులు కొమ్మూరి కృష్ణ, రావుల తాతారావు, జీలకర్ర కృష్ణ, కంద శ్రీనివాస్, దంగేటి నాగేశ్వరరావు, మేడిపోయిన సత్యనారాయణ, మొగలి శ్రీను, ఇంటి వీరబాబు, మొగలి నాగు, జ్యోతుల సీతారాం, సకినాల రాంబాబు, జ్యోతుల శ్రీనివాస మిత్ర మండలి సభ్యులు, పలు అభిమాన సంఘాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేసవి శిక్షణలో నాడీ మండలం మానవ నిర్మాణం పై వివరణ

నర్సాపురం,మేజర్న్యూస్ : ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయంలో వేసవిజ్ఞాన శిక్షణ తరగతులు సందర్భంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల చేత తెనాలి రామకృష్ణ కథలు, చందమామ ,బాలమిత్ర కథలు అక్బర్ బీర్బల్, పంచతంత్ర, తా త య్య చెప్పిన కథలు, మర్యాద రామన్న కథలు చదివించడం జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో బార్క్ సీనియర్ శాస్త్రవేత్త రంగినేడి సుబ్బారావు పిల్లలకు మానవ శరీర నిర్మాణం నాడీ మండల వ్యవస్థ గురించి , ఆరోగ్యంగా ఉండడం అన్నది అంతరిక్ష యానం నుంచి సాధారణ జీవితం వరకు అవసరమని వివరించారు.పల్స్ రేట్ ,రెస్పిరేషన్ రేట్, మెజర్మెంట్ చేయడం పిల్లల నేర్పించడం జరిగింది. ఆర్టిస్ట్ తోట శ్రీనివాస్ పిల్లలకు నెమలి బొమ్మలు వేయడం నేర్పించినారు .రిసోర్స్ పర్సన్ తమరపు కృష్ణ పిల్లల చేత ధ్యానం చేయించడం, కరాటే ప్రాక్టీస్ చేయించారు. తదనంతరం పిల్లలకు క్యారమ్స్ మెమరీ గేమ్స్ ఆడించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులు గ్రేడ్ వన్ లైబ్రరీయన్ కె జె ఎస్ ఎల్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

స్మార్ట్ సిటీలో అలంకారప్రాయంగా మారిన హైటెక్ కమాండ్ సెంటర్

- పడకేసిన సాంకేతిక పరిపాలన

- పౌరసౌకర్యాల అవస్థలపై సమీక్ష చేపట్టాలి

- పౌరసంక్షేమ సంఘం

కాకినాడ, మేజర్ న్యూస్ : రూ.94 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సమగ్ర నిర్వహణ లేక రెండేళ్ళుగా స్మార్ట్ సిటీ పౌరసౌకర్యాలు అస్తవ్యస్తంగా తయారయ్యి వీల్‌చైర్ స్థితికి వచ్చేసిందని పౌరసంక్షేమ సంఘం పేర్కొంది. నగర వ్యాప్తంగా 120 కి.మీ అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థతో సీసీసీ నిర్మాణానికి రూ.66 కోట్లు నిర్వహణకు 28 కోట్లు వెచ్చించి 19 కోట్ల బకాయి చేయడం వలన గొప్పలకు పోయిన పౌర పరిపాలనావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమయ్యిందని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. 4 ట్రాఫిక్ సిస్టమ్ జంక్షన్లు, 350 సిసి కెమెరాలు, 640 స్మార్ట్ సిటీ లైట్లు, 50 ఎస్‌డబ్ల్యూఎం వెహికల్స్, జిపిఎస్ 30 పబ్లిక్ ఎనౌన్స్‌మెంట్ సిస్టమ్స్, 470 వైఫే కనెక్షన్ పాయింట్లు, 30నెట్‌వర్క్ రేటర్స్, 25 ఎమర్జన్సీ కాల్ బాక్స్‌లు, 12 ఎన్విరాన్‌మెంట్ సెన్సార్స్, 10పేస్ రికగ్నేషన్ సిస్టమ్స్, 20 ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రీడర్స్, 10 రెడ్ లైట్ వయలేషన్ డిటక్షన్ సిస్టమ్స్, 10 లాంగ్ రేంజ్ కమ్యూనికేషన్ మున్నగు 14 అంశాల పనులను కంట్రోల్ చేసే కమాండింగ్ సెంటర్ ఎందుకూ కొరగాకుండా అలంకార ప్రాయమయ్యిందన్నారు. జియో ట్యాగింగ్‌తో 21వేల బ్లాక్ స్పాట్ లను గుర్తించి 90 రోజుల్లో 5 వేల గ్రీన్ స్పాట్‌లుగా మార్చిన కమాండింగ్ సెంటర్ పడకేయడం వలన యధాస్థితికి మారిందన్నారు. పరిశుభ్రతపై నిర్లక్ష్యం వలన రోగాల బారినపడుతున్న సంఖ్య ఎక్కువయ్యిందన్నారు. నడిబొడ్డున వున్న డంపింగ్ యార్డ్ ను తరలించకపోవడం ప్రగతికి శాపంగా తయారయ్యిందన్నారు. మురుగు కాలువల్లో కుళాయి పైపు లైన్లు తొలగించక పోవడం వలన కలుషిత నీరు సరఫరా కాబడి బయటి నీరు కొనుక్కునే దుస్థితి దాపురించిందన్నారు.

స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ వలన ఏడాదికి రూ.200 కోట్ల వంతున అయిదేళ్ళల్లో కల్పించిన వెయ్యి కోట్లు కార్పోరేషన్‌కు ఏటా లభించే తలసరి గ్రాంటులో మినహాయించుకోవడం కోత పడుతున్నదన్నారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టుగా అన్నవస్త్రాలకు వెళితే వున్న వస్త్రాలు ఊడినట్టుగా ఆకర్షణీయ నగరం తళుకు బెళుకులు వెలిసిపోయాయన్నారు. కుళాయి చెరువు ఆవరణ వద్ద వున్న అద్దాల డబ్బాగా తయారైన స్మార్ట్ సిటీ ఏసి బస్ షెల్టర్‌లో ఏసి మాట దేవుడెరుగు, పై కప్పు ఛిద్రం కాబడి బస్ ప్రయాణీకులు వేచి వుండే సమయంలో వర్షంతో కనీసంగా తడవకుండా తలదాచుకునే దిక్కులేకుండా తయారయ్యిందని, అదే తీరుగా కాకినాడ పౌర సౌకర్యాలు పొంగిన పూరీ చందంగా కునారిల్లిపోయాయన్నారు. కార్పోరేషన్ ఆర్థిక పరిస్థితిపై సమీక్ష నిర్వహించి ప్రగతి నిర్ణయాలు తీసుకోవా ల్సిన అవసరం స్పెషల్ ఆఫీసర్‌పై వుందని పౌర సంఘం కోరింది.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా అటవీ సంరక్షణ అధికారిణ ఎస్.భరణి

కాకినాడ, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయ్యలని జిల్లా అటవీ సంరక్షణ అధికారిణి ఎస్.భరణి పేర్కొన్నారు. గురువారం జిల్లా అటవీ సంరక్షణ అధికారిణి కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు చెందిన గోడ పత్రికను జిల్లా అటవీ సంరక్షణ అధికారిణి ఎస్.భరణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న జిల్లా స్థాయి పర్యవరణ పోటీలను కాకినాడ శ్రీనగర్ ఎ.ఎఫ్.సి. మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, విజయవాడ, అటవీశాఖ, వి.బి.వి.ఆర్. చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 2వ తరగతి నుంచి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే విషయంపైన వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం, ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీలలో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనాలని పర్యావరణ ఆవశ్యకతను చాటాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఇతర వివరాలకు 99127 03697, 62811 58344 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలన్నారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, సబ్ డివిజనల్ ఫారెస్ట్ టి.అనూష, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎమ్.నాగార్జున, వైల్డ్ లైఫ్ బాయలజిస్ట్ డి.మహేష్ బాబు, జిల్లా సమన్వయకర్త కె.వి.కె. మహేశ్వరరావు, క్లస్టర్ సమన్వయకర్తలు వి.ఎస్.వి. రమణమూర్తి, పిల్లి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

గ్రామంలో తక్షణమే మంచినీటి సమస్య పరిష్కరించాలి

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె లక్ష్మణరావు డిమాండ్

పెంటపాడు, మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామంలో త్రాగు నీరు సమస్య పరిష్కారానికై పెద్ద ఎత్తున మహిళలు నిరసన తెలియజేశారు. గురువారం జట్లపాలెం గ్రామంలో తాగునీటి సమస్యను తెలుసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు సంఘం మండల కార్యదర్శి డి నాగేశ్వరరావు లు ఎస్సీ ఏరియా పరిశీలించారు. తాగునీరు సమస్యపై మహిళలు వివరించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి లక్ష్మణరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న గ్రామం ఇది గత అనేక సంవత్సరాల నుండి ఈ గ్రామంలో ఫిల్టర్ బెడ్లు రిపేర్ చేయకపోవడం చెరువు నీరు నేరుగా ప్రజలకు వదలడం వల్ల అవి తాగి విషజ్వరాల బారిన పడి, టైఫాయిడ్, డయేరియా వివిధ రోగాలతో బాధపడుతున్నారని ఆయన అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ లో వేలకు వేల ఖర్చు చేసి వైద్యంచేసుకుంటున్నారని ఆయన అన్నారు. గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, వైద్య సిబ్బంది, మండల అధికారులు ఈ సమస్యను పట్టించుకునే పాపాన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారం చేయకపోతే గ్రామ ప్రజలందరూ హాలో జట్లపాలెం చలో కలెక్టర్ పిలిపిస్తామని ఆయన అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.